# Government Degree College Chodavaram
# Anakapalli District

(Accredited by NAAC with B+ grade)

## NEWSLETTER JUNE-2024

### 12-06-2024

## Empowering the students through Physical fitness

"Physical fitness is not only one of the most important keys to a healthy body; it is the basis of dynamic and creative intellectual activity."-John F Kennedy.

The principal reiterates that the growth of an individual lies not only in his/her physical strength but also mental health. It is necessary to empower the students in improving their abilities and skills through various games and physical activities.

Sai Sudhakar and Vamsi are the resource persons from Aditya Birla institute gave their power point presentation to guide the students about the need of mental health in the present generation besides giving insights about how to avoid mental stress, psychological problems, and other disorders.






సామర్థ్యాల పెంపుతోనే రాణింపు

చోడవరం పట్టణం, న్యూస్‌టుడే: ప్రతి విద్యార్థి మానసిక సామర్థ్యాన్ని పెంచుకుంటే జీవితంలో రాణించడానికి అవకాశం ఉంటుందని ప్రిన్సిపల్ టి.రాధాకృష్ణ తెలిపారు. బుధవారం స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఎన్‌ఎస్‌ఎస్, ఆదిత్య బిర్లా ఎడ్యుకేషన్ ఇన్‌స్టిట్యూషన్స్ ఆధ్వర్యంలో విద్యార్థులకు సాధికారికత శిక్షణ కార్యక్రమాన్ని కళాశాల ప్రిన్సిపల్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మానసికంగా దృఢంగా ఉండటానికి ఇలాంటి శిక్షణ కార్యక్రమాలు ఉపయోగపడతాయని చెప్పారు. ఆదిత్య బిర్లా టీం సమన్వయకర్త సుధాకర్ [illegible] కలిగి ఉండాలన్నారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ కిరణ్‌కుమార్, ఎన్‌ఎస్‌ఎస్ సమన్వయకర్త రత్నభారతి, పిచ్చమ్మ, మాల్యాద్రి, సుధీర్, అప్పలనాయుడు, జ్యోతి, సూర్యవతి తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ప్రిన్సిపల్ రాధాకృష్ణ

6 విశాఖపట్నం • గురువారం 13 జూన్ 2024




విద్యార్థులకు సూచనలు ఇస్తున్న ఆదిత్య బిర్లా ఇనిస్టిట్యూషన్ రీసోర్సు పర్సన్

డిగ్రీ కళాశాలలో ఎంపవర్‌మెంట్ ప్రోగ్రామ్

చోడవరం, జూన్ 12 : స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బుధవారం ఆదిత్య బిర్లా ఎడ్యుకేషన్ ఇన్‌స్టిట్యూషన్ సహకారంతో విద్యార్థులకు ఎంపవర్‌మెంట్ ప్రోగ్రాం నిర్వహించారు. విద్యార్థులలో మానసిక స్థైర్యాన్ని పెంపొందించుకునే దిశగా అవసరమైన సూచనలు ఆదిత్య బిర్లా విద్యాసంస్థల రీసోర్సు పర్సన్లు సుధాకర్, సాయి వంశీలు పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. విద్యార్థులకు చదువుతో పాటు, శారీరక దృఢత్వం అవసరమని, మానసిక ఒత్తిడి తగ్గించుకోవడానికి ఫిట్‌నెస్ అవసరమని సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ రాధాకృష్ణ, లెక్చరర్లు డాక్టర్ రత్నభారతి, ఎన్‌ఎస్‌ఎస్ కో ఆర్డినేటర్లు డి.మాల్యాద్రి, పిచ్చమ, రఫియుద్దీన్, సుధీర్, అప్పలనాయుడు, జ్యోతి, సూర్యవతి తదితరులు పాల్గొన్నారు.

డిగ్రీ కళాశాలలో ఎంపవర్ శిక్షణ కార్యక్రమం



చోదవరం, జయజయహే : స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బుధవారం ఎన్‌ఎస్‌ఎస్ 3 యూనిట్లు, ఆదిత్య బిర్లా ఎడ్యుకేషనల్ ఇన్స్టిట్యూషన్స్ ఆధ్వర్యంలో కళాశాల సెమినార్ హాల్ లో విద్యార్థినీ విద్యార్థులకు ఎంపవర్ శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ రాధాకృష్ణ ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ మాట్లాడుతూ ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన ఆదిత్య బిర్లా ఎడ్యుకేషన్ ఇన్స్టిట్యూషన్ సుధాకర్ రిసోర్స్ పర్సన్ సాయి వంశీకి వారి టీం కి ధన్యవాదాలు తెలిపారు. ప్రతి విద్యార్థి మానసిక సామర్థ్యాన్నిపెంచుకోవాలనీ,మెంటల్ స్ట్రెస్ పోగొట్టుకోవడానికి ఇలాంటి ట్రైనింగ్ ప్రోగ్రాములు ఉపయోగపడతాయని తెలిపారు. ఈ సమావేశంలో ఆదిత్య టీం కోఆర్డినేటర్ సుధాకర్ మాట్లాడుతూ ప్రతి విద్యార్థి ఫిజికల్ ఫిట్నెస్ కలిగి ఉండాలని అప్పుడే ప్రతి విద్యార్థి మానసిక ఒత్తిడి నుండి ఉపశమనం పొందడానికి అవకాశం కలుగుతుందని చెప్పారు. ఈ ఎం పవర్ కార్యక్రమాన్ని ప్రతి విద్యార్థి సద్వినియోగం చేసుకొని ఇతరులకు అవకాశం కలిగించిన వారుగా తయారు కావాలన్నారు.కళాశాల వైస్ ప్రిన్సిపాల్ పి కిరణ్ కుమార్ మాట్లాడుతూ నేను శిక్షణ కార్యక్రమాన్ని విద్యార్థులు సద్వినాకపూర్చుకోవాలని సూచించారు.కళాశాల ఎన్‌ఎస్‌ఎస్ కోఆర్డినేటర్ డాక్టర్ రత్న భారతి మాట్లాడుతూ ఇలాంటి ప్రోగ్రామ్స్ విద్యార్థుల మానసిక ఒత్తిడికి తప్పించడానికి అవకాశం కలుగుతుందని చెప్పారు. ఎన్‌ఎస్‌ఎస్ కోఆర్డినేటర్ డాక్టర్ బి పిచ్చమ్మ, డి మాల్యాద్రి, సీనియర్ అధ్యాపకులు ఎస్‌ఎం రఫుద్దీన్, సిహెచ్ సుధీర్, వి అప్పలనాయుడు , డాక్టర్ సిహెచ్ జ్యోతి ,డాక్టర్ ఎస్ సూర్యవతి తదితరులు పాల్గొన్నారు.

# Government Degree College Chodavaram
# Anakapalli District
**(Accredited by NAAC with B+ grade)**

## NEWSLETTER — JUNE-2024

### 14-06-2024

### World Blood Donor Day

The NSS Unit of Government Degree College celebrated "World Blood Donor Day" on June 14th, 2024. Blood donors perform a selfless act of kindness by giving the gift of life through blood donation. The generosity of donors not only helps save many lives but also brings hope to patients in need. Whether you're a first-time donor or a regular contributor, your blood donation can make a significant difference in terms of your health and the lives of others.

Let's continue spreading awareness among the youth, inspiring more people to donate, and ensuring that safe blood is available for everyone in need. Programs like these can have a lifesaving impact on our community.



డిగ్రీ కళాశాలలో ప్రపంచ రక్తదాన దినోత్సవం

చోడవరం పెన్ సత్తా జూన్14: స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శుక్రవారం ప్రపంచ రక్త దాన దినోత్సవం నిర్వహించారు. కాలేజీ వైస్ ప్రిన్సిపల్ పి.కిరణ్ కుమార్ ఆధ్వర్యంలో విద్యార్థులకు రక్తదానంపై అవగాహన కల్పించారు. రక్తదనం చేసి మరొకరికి ప్రాణదానం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎన్.ఎస్.ఎస్ ప్రోగ్రాం అధికారులు డి.మాల్యాద్రి, బి.రత్నభారతి, బుచ్చమ్మ, పలువురు అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు





రక్తదానంతో ప్రాణదానం

చోడవరం రూరల్: రక్తదానం చేయడమంటే ప్రాణదానం చేసినట్టేనని, ఆ విధంగా రక్తదాతలందరూ ప్రాణదాతలుగా నిలుస్తారని స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల కోఆర్డినేటర్ వి.రత్నభారతి అన్నారు. శుక్రవారం ప్రపంచ రక్తదాన దినోత్సవాన్ని కళాశాలలో జాతీయ సేవా పథకం మూడు యూనిట్ల విద్యార్థుల ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా రక్తదానంపై అవగాహన సదస్సును జరిపారు. వైస్ ప్రిన్సిపాల్ పి.కిరణ్‌కుమార్ ఈ సదస్సును ప్రారంభించారు. ప్రతి విద్యార్థి రక్తదానం పట్ల సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలని రత్నభారతి అన్నారు. ఎన్ఎస్ఎస్ కో ఆర్డినేటర్ బి.పిచ్చమ్మ మాట్లాడుతూ రక్తాన్ని దానం చేయడానికి మించిన దానమేదీ లేదన్నారు. మరో కోఆర్డినేటర్ డి.మాల్యాద్రి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ సామాజిక స్పృహ కలిగి ఉండాలన్నారు. కార్యక్రమంలో సీనియర్ అధ్యాపకులు వి.అప్పలనాయుడు, సీహెచ్. జ్యోతి, ఎస్.సూర్యవతి, టి.రాధాకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న కళాశాల కో ఆర్డినేటర్ రత్నభారతి



డిగ్రీ కళాశాలలో రక్తదానంపై అవగాహన సదస్సు



ఆంధ్రప్రభ

ప్రపంచ రక్తదాన దినోత్సవం

చోడవరం, జూన్14(ప్రభన్యూస్) స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శుక్రవారం ప్రపంచ రక్త దాన దినోత్సవం నిర్వహించారు. కాలేజీ వైస్ ప్రిన్సిపల్ పి.కిరణ్ కుమార్ ఆధ్వర్యంలో విద్యార్థులకు రక్తదానంపై అవగాహన కల్పించారు. రక్తదనం చేసి మరొకరికి ప్రాణదానం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎన్.ఎస్.ఎస్ ప్రోగ్రాం అధికారులు డి.మాల్యాద్రి, బి.రత్నభారతి, బుచ్చమ్మ, పలువురు అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు

15/06/2024 | Visakhapatnam | Page : 14
Source : http://epaper.prabhanews.com/

# Government Degree College Chodavaram
# Anakapalli District

(Accredited by NAAC with $B^+$ grade)

## NEWSLETTER JUNE-2024

### 21-06-2024

## International Yoga Day

Government Degree College celebrated International Yoga Day with enthusiasm, promoting physical and mental well-being. Students and faculty participated in various yoga sessions, emphasizing the importance of incorporating yoga into daily life. The event highlighted yoga's role in enhancing focus, flexibility, and overall health for a balanced lifestyle







**డిగ్రీ కళాశాలలో అంతర్జాతీయ యోగ దినోత్సవ వేడుకలు**

**చోడవరం, జయజయహే :** స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అంతర్జాతీయ యోగా దినోత్సవం పురస్కరించుకొని గురువారం ఎన్ఎస్ఎస్ యూనిట్స్ ,ఆర్ట్ ఆ ఫ్ లివింగ్ యోగ ఇన్స్టిట్యూట్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ యోగ దినోత్సవ వేడుకలు నిర్వహించుకున్నారు. సందర్భంగా జరిగిన సమావేశంలో ప్రిన్సిపాల్ డాక్టర్ టి రాధాకృష్ణ మాట్లాడుతూ ప్రతి విద్యార్థి యోగా ప్రాముఖ్యత తెలుసుకొని మూడు అంశాలను ఫిజికల్ ఫిట్నెస్, మానసిక ప్రశాంతత, ఆరోగ్యం కలిగి ఉన్న ప్రతి ఒక్కరూ విజయాన్ని సాధించవచ్చున్నారు. ఆర్ట్ ఆఫ్ లివింగ్ ఇన్స్ట్రక్టర్ ఏ శ్రీనివాసరావు మాట్లాడుతూ భారతదేశము యోగాకు పుట్టినిల్లు అని, ఈ యోగా వలన ఆరోగ్యము చేకూరాలని చెప్పారు.కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ బి కిరణ్ కుమార్ మాట్లాడుతూ భారతదేశం మొట్టమొదటి నుండి వ్యవసాయ ఆధారిత దేశమని అందువల్ల ఆరోగ్యం ఎప్పుడూ కూడా పాడవదని, ఆధునిక ప్రపంచం లో ఆహారపు అలవాటు వల్ల లేనిపోని రోగాల పాలవుతున్నారన్నారు. యోగా దీనికి మార్గమన్నారు. కళాశాల ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్స్ డీ మాల్యాద్రి, బిచ్చమ్మ, కళాశాల సీనియర్ అధ్యాపకులు హెచ్ సుధీర్, ఎస్ఎం రఫుద్దీన్ , ఐ వి వి సత్యవతి, డాక్టర్ సూర్యవతి డాక్టర్ సిహెచ్ జ్యోతి, డాక్టర్ లక్ష్మీ మంగమ్మ, వెన్నెల అప్పలనాయుడు, డాక్టర్ ఎస్ మల్లిబాబు, డాక్టర్ టి రాధాకృష్ణ, డాక్టర్ ఏ కృష్ణారావు, జి నారాయణమూర్తి, జి వెంకటేష్ రామలక్ష్మి, సరస్వతి, కోమల పిడి మూర్తి, కామర్స్ శ్రీనివాసరావు, బోటనీ తాతారావు, ఇతర అధ్యాపకేతర సిబ్బంది కార్యక్రమంలో పాల్గొన్నారు.



**యోగాతో ఎన్నో ప్రయోజనాలు**

# Government Degree College Chodavaram
# Anakapalli District

(Accredited by NAAC with B+ grade)

## NEWSLETTER JUNE-2024

### 26-06-2024

### ANTI DRUG AWARENESS RALLY

The NSS Unit of Government Degree College organized a rally on drug abuse in collaboration with the local police, aiming to raise awareness about the dangers of substance abuse. The rally emphasized the devastating effects of drug addiction on individuals and communities, urging the public, especially the youth, to stay away from harmful substances. Local police officers actively participated, sharing valuable insights on prevention, rehabilitation, and legal consequences.









## డిగ్రీ కళాశాలలో మత్తు పదార్థాలపై అవగాహన

**చోడవరం, (విశాఖ సమాచారమ్):** చోడవరం స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అంతర్జాతీయ మత్తు పదార్థాల దినోత్సవ అవగాహన ర్యాలీ.

అంతర్జాతీయ మత్తు పదార్థాల దినోత్సవ అవగాహన ర్యాలీ కార్యక్రమ ప్రారంభోత్సవాన్ని కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపాల్ డాక్టర్ పి కిరణ్ కుమార్, స్థానిక పోలీసు సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాసరావు, ఎస్సై సూర్యనారాయణ గారు ప్రారంభించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి కిరణ్ కుమార్ గారు మాట్లాడుతూ విద్యార్థులు మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని లేనియెడల వారు జీవితాన్ని నాశనం చేసుకున్న అరవతారని తెలియజేశారు. ఈ సందర్భంగా సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాసరావు గారు మాట్లాడుతూ చోడవరం చుట్టుపక్కల విద్యార్థులు ఈ మత్తుపదార్థాలకు బానిసలు వారు కడు జాగ్రత్త వహించాలని తెలియజేశారు. అదే ఎక్సైజ్ డిపార్ట్మెంట్ సీఐ కిరణ్ మహేశ్వరి గారి మాట్లాడుతూ ముఖ్యంగా విద్యార్థులు మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని లేనియెడల వారి జీవితం పాడుతుందని తెలియజేశారు. స్థానిక ఎస్సై సూర్యనారాయణ గారు, ఎక్సైజ్ డిపార్ట్మెంట్ ఎస్ఐ అప్పారావు గారు, ఏఎస్ఐ శ్యామల కుమారి గారు, ఈ కార్యక్రమానికి స్థానిక ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్స్ డాక్టర్ ఏ రత్న భారతి, డి మాల్యాద్రి శ్రీమతి పిచ్చమ్మ కార్యక్రమానికి నాయకత్వం వహించారు.

ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ యూనిట్ విద్యార్థులు అధ్యాపక బృందం ఇతర సిబ్బంది ర్యాలీ కార్యక్రమంలో పాల్గొని మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని అవగాహన కల్పిస్తూ దిగ్విజయం చేశారు. కళాశాల సీనియర్ అధ్యా పకులు హెచ్ సుధీర్, ఎస్ఎం రఫుద్దీన్, బివివి సత్యవతి, డాక్టర్ సూర్యవతి డాక్టర్ సిహెచ్ జ్యోతి, డాక్టర్ లక్ష్మీ మంగమ్మ వెన్నెల అప్పలనాయుడు, డాక్టర్ ఎస్ మల్లిబాబు, డాక్టర్ టి రాధాకృష్ణ, డాక్టర్ ఏ కృష్ణారావు, తదితరులు పాల్గొన్నారు.



4 కోట్ల మంది భారతీయుల విశ్వాసం Lokal App

**డిగ్రీ కళాశాలలో మత్తుపదార్థాలపై అవగాహన**

చోడవరం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బుధవారం అంతర్జాతీయమత్తు పదార్థాల వ్యతిరేక దినోత్సవ అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపాల్ డాక్టర్ పి కిరణ్ కుమార్, స్థానిక సీఐ బి శ్రీనివాసరావు ప్రారంభించారు. ఎస్సై సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి కిరణ్ కుమార్ మాట్లాడుతూ విద్యార్థులు మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలన్నారు.

By Srinivas Rao 26 జూన్, 24

Lokal App డౌన్‌లోడ్ చేసుకోండి Google Play